ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 23.12.2025 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచంలో భారతదేశం ప్రస్తుత ఆర్థిక రంగంలో ముఖ్య భూమిక పోషించడం వెనుక మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పాత్ర అమోఘమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

2. ములుగు జిల్లా మేడారం గద్దెల ఆధునీకరణ అభివృద్ధి పనులను ఈరోజు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ధనసరి సీతక్క పరిశీలించారు.

3. యూరియా పక్కదారి పట్టకుండా, పారదర్శకంగా విక్రయాలు జరగాలన్న ఉద్దేశంతో ప్రత్యేక మొబైల్ యాప్‌ను తెచ్చినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

4. రాష్ట్రంలో ఈరోజు, రేపు కూడా చలి తీవ్రత పరిస్థుతులు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం తెలిపింది. 18 జిల్లాల్లో 'ఆరెంజ్' రంగు హెచ్చరికలు జారీ చేసింది.

------------------------

**కిషన్ రెడ్డి**

దేశ రాజకీయాల్లో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్న మహానాయకుడు పీవీ నరసింహారావు అని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు ప్రపంచంలో భారతదేశం ఆర్థిక రంగంలో కీలక పాత్ర పోషించడం వెనుక మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పాత్ర అమోఘమని స్పష్టం చేశారు. తెలంగాణ బిడ్డగా, తెలుగు ఉభయ రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా,

మంత్రిగా, కేంద్రమంత్రిగా పీవీ నరసింహారావు విధ బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో జాతీయ యువజన విధానం రూపకల్పన జరుగుతుండగా, తాను భారతీయ జనతా యువమోర్చా జనరల్ సెక్రటరీగా అప్పట్లో పనిచేశానని గుర్తు చేసుకున్నారు.

**బైట్ - కిషన్ రెడ్డి**

పివి నరసింహ్ రావు 21వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని పి వి ఘాట్ లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈ ఉదయం నివాళులర్పించారు.

**జీఎస్**

--------------------------------

**మేడారం**

ములుగు జిల్లా మేడారం గద్దెల ఆధునీకరణ అభివృద్ధి పనులను ఈరోజు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ధనసరి సీతక్క పరిశీలించారు. ముందుగా మేడారం చేరుకున్న మంత్రులు సమ్మక్క,సారలమ్మ వనదేవతలను దర్శించుకుని అనంతరం గద్దెల ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో అమ్మవార్ల చరిత్రను తెలిపే భారీ శిలా తోరణాలను పరిశీలించారు. మేడారం వచ్చే భక్తులకు అమ్మవార్ల చరిత్రను తెలుసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు సుందరంగా ఏర్పాటు చేయాలని, అలాగే మహా జాతర కొద్ది రోజుల్లోనే ఉన్నందున, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. మేడారం మహా జాతర వచ్చే నెల 28 నుండి 31 వరకు జరగనున్న నేపద్యంలో అధికారులతో కలిసి మేడారం జాతరపై ఏర్పాట్లపైన సమీక్ష సమావేశం నిర్వహించారు.

**పీటీసీ - ములుగు**

-----------------------------

**రేవంత్ విషెస్**

రాష్ట్రవ్యాప్తంగా నిన్న బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంచి పాలన అందించి, పంచాయతీలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్ది, ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు సామాజిక మాధ్యమంలో ముఖ్యమంత్రి పోస్టు చేశారు.

**జీఎస్**

-----------------------------

**సర్పంచ్లు**

కొత్తగా ఎన్నికైన 12వేల 702 మంది సర్పంచులు, అదే సంఖ్యలో ఉప సర్పంచులు, 1లక్షా 11వేల 803 మంది వార్డు సభ్యులు నిన్న బాధ్యతలు చేపట్టారు. మండల పరిషత్ అధికారులు, గ్రామ కార్యదర్శులు వారితో ప్రమాణం చేయించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ప్రజాప్రతినిధులకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల మంత్రి సీతక్క, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వేర్వేరు ప్రకటనల్లో శుభాకాంక్షలు తెలిపారు.

**డెస్క్**

-----------------------

**కరదీపిక**

గ్రామ పంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలకు సంబంధించిన సమగ్ర సమాచారంతో 292 పేజీల్లో గ్రామీణాభివృద్ధి సంస్థ రూపొందించిన ప్రజాప్రతినిధుల కరదీపికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిన్న విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు పాల్గొన్నారు. పంచాయతీరాజ్‌శాఖ రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులకు ఈ ప్రతులను అందజేయనుంది.

**డెస్క్**

---------------------------------

**భట్టి**

సంక్షేమ శాఖల్లో ఉపకార వేతనాల బకాయిలు 365 కోట్ల రూపాయల పైచిలు◌కు విడుదల చేసినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గత ప్రభుత్వ హయాం నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ లోని ప్రజాభవన్‌లో ఆర్థిక, సంక్షేమ శాఖల అధికారులతో నిన్న ఆయన సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా, విద్యకు ప్రాధాన్యమిచ్చేలా ప్రజాప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని వివరించారు. ఆర్థిక ఇబ్బందులున్నా విద్య, సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీపడబోదని స్పష్టం చేశారు.

**డెస్క్**

-----------------------------

**తుమ్మల**

రాష్ట్రంలో యూరియా పక్కదారి పట్టకుండా, రైతులు క్యూలైన్లలో వారి సమయాన్ని వృథా చేసుకోకుండా.. పారదర్శకంగా విక్రయాలు జరగాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ యాప్‌ను తెచ్చిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నిన్న సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి.... ప్రతిపక్ష నాయకులు యాప్ మీద అనుమానాలు రేకెత్తిస్తూ మాట్లాడడం సమంజసం కాదని.. వారి విమర్శలు అర్థరహితమని మంత్రి అన్నారు. రైతులు కోరితే యాప్‌లో మార్పులు చేస్తామని, బీఆర్ఎస్ నాయకులు కూడా రైతుల ప్రయోజనాల కోసం మార్పులు సూచించవచ్చన్నారు.

**డెస్క్**

-----------------------------

**వాకిటి**

నారాయణ పేట జిల్లాలోని మక్తల్ ను మూడేళ్లలో అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు రాష్ట్ర క్రీడ పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈరోజు ఉదయం పట్టణంలో పర్యటించిన మంత్రి.. మాట్లాడుతూ...

**Byte: మంత్రి వాకిటి శ్రీహరి**

**PTC- MAHABUBNAGAR**

-------------------------------

**పొన్నం నివాళి**

మాజీ ప్రధాన మంత్రి పీవీ నర్సింహారావు స్వగ్రామం వంగరలో నిర్మిస్తోన్న పీవీ మెమోరియల్ నిర్మాణం త్వరలోనే అందుబాటులోకి రానుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా మంత్రి నివాళులు అర్పించారు. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు బీజం వేసిన ఘనుడు పీవీ అని ఈ సందర్భంగా కొనియాడారు.

**జీఎస్**

----------------------------------

**ఉత్తమ్**

బీఆర్ఎస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు కూలిపోతున్నాయని, గతంలో కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారానే రాష్ట్రంలో సాగునీరు అందుతోందని నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని విమర్శించారు. ఇది దేశంలోనే అతి పెద్ద కుంభకోణమని కాగ్ పేర్కొందని గుర్తు చేశారు.

**డెస్క్**

--------------------------

**శ్రీధర్ బాబు**

రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఇక్కడి యువతకు ఉద్యోగాలు రావొద్దనేదే బీఆర్ఎస్ పార్టీ పాలసీగా ఉందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. నిన్న సచివాలయంలో విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో పెట్టుబడులు పెట్టిన కంపెనీలకు కేసీఆర్ కుటుంబం గేట్ పాస్ అనుమతులను తమ ప్రభుత్వం వచ్చాక తీసేశామని అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్‌మోడల్‌గా నిలిచేలా 'భారత్ ఫ్యూచర్ సిటీ'కి శ్రీకారం చుట్టామని చెప్పారు.

**డెస్క్**

------------------------------

**చలి**

రాష్ట్రంలో ఈరోజు, రేపు కూడా చలి తీవ్రత పెరుగుతుందని వాతావరణ విభాగం తెలిపింది. సుమారు 18 జిల్లాల్లో 'ఆరెంజ్' రంగు హెచ్చరికలు జారీ చేసింది. ఆసిఫాబాద్ జిల్లాలో నిన్న రాత్రి కూడా రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రత సిర్పూర్ (యు) లో 7 డిగ్రీలు నమోదయ్యింది. తీవ్రమైన చలిగాలులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అటు.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో కూడా తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

**పీఎస్, ఆసిఫాబాద్, సిరిసిల్ల**

--------------------------

**కిసాన్**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా వచ్చే డబ్బులు తనకు వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడుతున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా జయవరం గ్రామానికి చెందిన ఎండ్రాల అశోక్ చెప్పారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ....

**బైట్ - ఎండ్రాల అశోక్**

**పీటీసీ - సిరిసిల్ల**

---------------------------------